23-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ప్రేమతో మధురమైన బాబా అని అంటే, నోటికి ఆ రసానుభూతి కలుగుతుంది, ఈశ్వరా లేక ప్రభూ అని అనడంతో ఆ రసానుభూతి కలగదు"

ప్రశ్న:- ఏ వ్యాపారం సర్వశక్తివంతుడైన తండ్రిది, మనుష్యులది కాదు?

జవాబు:- పతిత ఆత్మలను పావనంగా చేయడము, పూర్తి విశ్వాన్ని కొత్తదిగా చేయడము - ఈ వ్యాపారము తండ్రిది, తండ్రే పావనంగా అయ్యే శక్తిని ఇస్తారు. ఈ వ్యాపారాన్ని మనుష్యులు చేయలేరు. మనుష్యులు ఏమని భావిస్తారంటే, భగవంతుడు ఏది కావాలనుకుంటే అది చేయగలరు, మా అనారోగ్యాన్ని కూడా నయం చేయగలరు అని. బాబా అంటారు, నేను ఇటువంటి ఆశీర్వాదాలు ఇవ్వను. నేనైతే పావనంగా అయ్యే యుక్తిని తెలియజేస్తాను.

గీతము:- మేల్కోండి ప్రేయసులారా మేల్కోండి.... (జాగ్ సజనియా జాగ్...)

ఓంశాంతి. అనంతమైన తండ్రి పిల్లలను మేల్కొల్పుతారు. ఏ మాతా-పితల ద్వారానైతే సుఖం లభించనున్నదో, వారు వచ్చి అంధకారమయమైన రాత్రి నుండి మేల్కొల్పుతారు. మీరు మాతా-పితకు పిల్లలు, మేము ఘోర అంధకారంలో ఉండేవారిమి, ఇప్పుడు మేల్కొంటున్నాము అని మీకు తెలుసు. వాస్తవానికి అంతా ఈశ్వరీయ పరివారమే. మొత్తం ప్రపంచంలోని మనుష్యమాత్రులు మరియు ఈ మొత్తం ప్రపంచం, ఇది గాడ్ ఫాదర్ యొక్క పరివారము. మాతా-పిత అని గాడ్ ఫాదర్ ని అంటారు. ఇప్పుడు గాడ్ ఫాదర్ తమ పత్ని లేకుండా పిల్లలకు ఎలా జన్మను ఇస్తారు? ముఖ్యంగా భారతవాసులు, మీరు మాతా-పిత అని అంటారు, కావున ఇది పరివారము అయినట్లు. వారైతే కేవలం పాడుతారు, మీరిక్కడ ప్రాక్టికల్ గా ఉన్నారు, గాడ్ ఫాదర్ తమ పరివారాన్ని మేల్కొల్పుతున్నారు. మేల్కోండి పిల్లలూ! ఇప్పుడు రాత్రి పూర్తి అవుతుంది. ఇప్పుడు పగలు రానున్నది. జ్ఞాన సూర్యుడు ఉదయించారు... అని పాడుతారు కానీ అర్థమేమీ అర్థం చేసుకోరు. ఎన్ని వేద-శాస్త్రాలు చదివినా కానీ అర్థం చేసుకోరు. ఎవరైతే అర్థం చేసుకుంటారో, వారు మంచి సంపాదన చేసుకుంటారు. ఎవరైతే తెలివితక్కువ వారిగా ఉంటారో, వారు దివాలా తీస్తారు. తండ్రి అంటారు, పిల్లలూ, మాయ మిమ్మల్ని ఎంత తెలివితక్కువ వారిగా చేసేసింది. ఒకవైపు ఓ గాడ్ ఫాదర్ అని అంటారు, ఇంకొక వైపు పరమాత్మ సర్వవ్యాపి అని అంటారు. ఒక వైపు అంటారు, మనుష్యమాత్రులు అందరూ పరస్పరంలో సోదరులు లేక మేము ఒక్క తండ్రి పిల్లలము అని. మరొక వైపు అంటారు, ఎక్కడ చూసినా నీవే నీవు అనగా మనమందరమూ తండ్రులము అని. ఇప్పుడు తండ్రి అంటారు, పిల్లలూ, నేను పరంధామం నుండే వస్తానని మీకు తెలుసు. అన్ని ధర్మాల వారు ఏదో ఒక భాషలో ఓ గాడ్ ఫాదర్ అని అంటారు. కావున తల్లి-తండ్రి యొక్క పరివారం అయినట్లు కదా. తండ్రి అంటారు - మీరు ఎవరినైతే స్మృతి చేస్తారో, వారి వృత్తి గురించైతే తెలుసుకోవాలి కదా. వారు ఇంత పెద్ద సృష్టిని రచించారు. తండ్రిలో మొత్తం జ్ఞానముంది, వారినే జ్ఞానసాగరుడు, నాలెడ్జ్ ఫుల్ అని అంటారు. వారిని సత్యం అని కూడా అంటారు. వారు సత్యం మాట్లాడేవారు మరియు సదా అమరులు. అమరకథను వినిపిస్తారు.

ఇప్పుడు మీకు తెలుసు, అమరనాథుడైన శివబాబా మాకు అమరకథను వినిపించి, అమరలోకానికి యజమానులుగా చేస్తున్నారు. చదువుకునే కుమారులు-కుమార్తెలు ఎవరైతే ఉన్నారో, వారు ఎవరి పిల్లలు? మాతా-పితల యొక్క పిల్లలు. మీరందరూ పార్వతులు. మీకు అమరకథను వినిపిస్తున్నారు. నేటికి 5 వేల సంవత్సరాల క్రితం ప్యారడైజ్ ఉండేది. సృష్టి యొక్క ఈ నాటకం తిరుగుతూ ఉంటుంది. సత్యయుగము, త్రేతా... అలా కొత్త ఇంటి నుండి పాతదిగా అవుతుంది. స్వస్తిక్ ను కూడా నాలుగు భాగాలుగా చేసారు. ఇప్పుడు మీది ఎక్కే కళ. మీరు ఉన్నతిలోకి వెళ్ళే సమయమున మీ కారణంగా సర్వులకు మేలు జరుగుతుంది అని మహిమ చేస్తారు. మనుష్యమాత్రులు అందరూ తమోప్రధాన దుఃఖం నుండి విముక్తులై సతోప్రధానంగా అవుతారు. సృష్టియే సతోప్రధానంగా అయిపోతుంది, పరమపిత పరమాత్మ లేక కేవలం ఈశ్వరా అని అనడంతో బాబా అన్న రసానుభూతి కలగదు. ఎప్పుడైతే స్వయాన్ని బిడ్డగా భావిస్తారో, అప్పుడు బాబా అని అనడంతో వారసత్వం యొక్క సుగంధం వస్తుంది. మనం బాబా పిల్లలము, వాస్తవానికైతే ఆత్మలందరూ పిల్లలే, కానీ ఇప్పుడు తండ్రి ఈ రచనను రచించారు. పతితపావన సీతారామా అని అంటారు. సత్యయుగంలో లక్ష్మీ-నారాయణులు, పతితపావనా రండి అని అనరు ఎందుకంటే వారు పావనంగా ఉన్నారు. సాధు-సత్పురుషులు మొదలైనవారంతా పాడుతూ ఉంటారు. గాంధీజీ కూడా కొత్త ప్రపంచం, కొత్త భారత్ లో

కొత్త రామ రాజ్యం ఉండాలని పాడేవారు, చేతిలో గీతను తీసుకునేవారు, ఎందుకంటే గీత ద్వారానే మహావినాశనం జరిగింది మరియు కొత్త ప్రపంచ స్థాపన జరిగింది అని తెలుసు. గీత సర్వశాస్త్రమయీ శిరోమణి, గీతా మాత. అచ్ఛా - ఆ మాత యొక్క పతి ఎవరు? భగవంతుడు. వారే పతితులను పావనంగా చేసేవారు. భగవానువాచ... కృష్ణుడిని పతితపావనుడు అని అనరు. మనుష్యులు ఎప్పుడూ పతితం నుండి పావనంగా చేయలేరు.

ఆత్మ-పరమాత్మ బహుకాలము వేరుగా ఉన్నారు... అని ఇప్పుడు మధురాతి-మధురమైన పిల్లలైన మీరు అంటారు. మహాన్ ఆత్మ, పుణ్యాత్మ... అని అంటారు, అంతేకానీ మహాన్ పరమాత్మ అని అనరు. మరి స్వయాన్ని శివోహమ్, పరమాత్మ అని ఎందుకు చెప్పుకుంటారు. పుణ్యాత్మ, పాపాత్మ అని అంటారు, మరి నిర్లేపి అని ఎందుకు అంటారు? బ్రాహ్మణులైన మీరు 84 జన్మలు తీసుకున్నారు. భారత్ పైనే ఆట అంతా ఉంది. ఇది శివబాబానే అర్థం చేయిస్తారు, బ్రహ్మ కాదు. బ్రహ్మనైతే ఎద్దుగా (నందిగా) చేసేసారు, ఇంకా భృకుటిలో శివుడిని చూపించారు. శివుని సవారీ భృకుటిలో ఉంటుంది. కొందరు పితృలు మొదలైనవారికి తినిపిస్తారు. ఆత్మను పిలుస్తారు, అది కూడా వచ్చి పక్కన కూర్చుంటుంది. ఆత్మ ఒక నక్షత్రము. భృకుటి మధ్యలో అద్భుతమైన సితార మెరుస్తూ ఉంటుంది అని అంటారు. ఇది అనంతమైన పెద్ద ఆట అని ఇప్పుడు మీకు తెలుసు. క్షణ-క్షణము ఏదైతే గడుస్తుందో, అది మనుష్యులు డ్రామా ఆధారంగా పాత్రను అభినయిస్తారు. మనుష్యులు 84 జన్మలు ఎలా తీసుకుంటారు, అందరూ 84 జన్మలు తీసుకోరు. కొందరైతే ఇప్పుడు కూడా పై నుండి వస్తూ ఉంటారు. ఇప్పుడు బాబా, మేల్కొండి ప్రేయసులారా మేల్కొండి... అని అంటారు. కన్య వివాహం చేసుకునేటప్పుడు ఆమె తలపై కుండ పెట్టి అందులో దీపం వెలిగిస్తారు. తండ్రి అంటారు, మీ ఆత్మ జ్యోతి యొక్క నెయ్యి ఇప్పుడు సమాప్తమైపోయింది. ఇప్పుడు నన్ను స్మృతి చేసినట్లయితే నెయ్యి నిండుతూ-నిండుతూ దీపం వెలుగుతుంది, అప్పుడిక మీరు నా వద్దకు వచ్చేస్తారు. ఆ నిరాకార తండ్రే క్రియేటర్, డైరెక్టర్ మరియు ముఖ్య యాక్టర్. ఎవరిని స్మృతి చేస్తారు? బ్రహ్మనా? విష్ణువునా? కాదు. దుఃఖంలో అందరూ గాడ్ ఫాదర్ ను స్మృతి చేస్తారు. ఇది సుఖ-దుఃఖాల, గెలుపు-ఓటముల ఆట. మాయ ఓడిస్తుంది, తండ్రి విజయులుగా చేస్తారు. సర్వశక్తివంతుడిని నేను కదా అని అంటారు. అలాగని, నేను అనారోగ్యంగా ఉన్నాను, భగవంతుడు ఆశీర్వదించినట్లయితే నేను బాగైపోతాను... అని కాదు. నేనేమీ ఈ వ్యాపారం చేయడానికి రాలేదు. నేను పతితులను పావనంగా చేయడానికి, శ్రీమతాన్ని ఇవ్వడానికి వచ్చాను. శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైనవారు శివబాబా, ఆ తర్వాత నంబరువారుగా ఉన్నారు. మాల కూడా ఉంది కదా. మేము ఈశ్వరీయ పరివారము అని ఇప్పుడు మీరు తెలుసుకున్నారు. ఎలాగైతే శివబాబా మహిమ అంతులేనిదో, అలాగే రచన మహిమ కూడా అంతులేనిది, అలాగే భారత్ మహిమ కూడా అంతులేనిది. భారత్ లో వజ్ర-వైఢూర్యాల మహళ్ళు ఉండేవి. భగవంతుడు రచయిత అన్నప్పుడు తల్లి కూడా కావాలి. మీరిక్కడ కూర్చున్నప్పుడు మొదట తండ్రి స్మృతి రావాలి. తర్వాత సూక్ష్మవతనవాసులైన బ్రహ్మ, విష్ణు, శంకరులది. బ్రహ్మ ద్వారా స్థాపన జరుగుతూ ఉంది. ఈ సమయంలో మీరు ఈశ్వరీయ పరివారానికి చెందినవారు. ఆ తర్వాత దైవీ పరివారంగా అవుతారు, అది కూడా సంగమయుగంలో. సూర్యవంశీ, చంద్రవంశీ విరాట రూప చిత్రం కూడా ఉంది. కేవలం పిలకను మాత్రం చూపించలేదు. దేవతలు, క్షత్రియులు... కానీ దేవతల కన్నా ముందు ఏముండేది? ఇప్పుడు అనంతమైన తండ్రి అంటారు, మన్మనాభవ. నాతో బుద్ధి యోగాన్ని జోడించండి మరియు అనంతమైన వారసత్వాన్ని తీసుకోండి. జన్మ-జన్మాంతరాలు తీసుకున్నారు. సత్య, త్రేతా యుగాల వరకు, 21 జన్మల కోసం అనంతమైన వారసత్వాన్ని తీసుకున్నారు. ఇప్పుడైతే ఏమీ లేదు, మళ్ళీ తండ్రి నుండి తీసుకోవాలి. మనుష్యులంటారు, పరమాత్మ నామ-రూపాలకు అతీతమైనవారు, వారెలా ఇక్కడికి వస్తారు. అరే, గీతలో శ్రీమత్ భగవద్గీత అని ఉంది. భగవానువాచ - కృష్ణుడిని భగవంతునిగా భావించరు. ఇదంతా డ్రామాలో నిశ్చితమై ఉంది. భగవంతుడు నిరాకారుడు, జ్ఞానసాగరుడు. ఆ తర్వాత ఎవరైతే రాజ్యం చేస్తారో, వారి మహిమ వేరు. వారు సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు... ఈ సమయంలో అందరూ హింసకులు, కామ ఖడ్గాన్ని ఉపయోగించేవారు. లక్ష్మీ-నారాయణుల కోసం ఇలా అనరు. వారైతే సంపూర్ణ శ్రేష్ఠాచారులుగా ఉండేవారు. కనుక తండ్రి మహిమ వేరు. మనుష్యమాత్రులు ప్రతి ఒక్కరి పాత్ర వేర్వేరుగా ఉంటుంది. ఎంత చిన్న ఆత్మ, అందులో మొత్తం పాత్ర అంతా నిండి ఉంది. వాస్తవానికి నేను కూడా ఆత్మను కానీ నన్ను సుప్రీమ్ అని అంటారు. భక్తి మార్గంలో పెద్ద-పెద్ద లింగాలను తయారుచేస్తారు. అది కూడా రాంగ్. అందరి ఆత్మ ఒకేలా నక్షత్రం వలె ఉంటుంది. జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు, జ్ఞాన సితారలు కూడా ఉన్నారు. డ్రామాలో ఇంతమంది పాత్రధారులున్నారు. ప్రతి ఒక్కరికీ తమ-తమ పాత్ర ఉంది. ఈ డ్రామా ఎలా తయారై ఉంది, దీనిని ప్రకృతిసిద్ధమైన నాటకము అని అంటారు. ఇకపోతే, ఆ నాటకాలైతే సాధారణమైనవి. 4 గంటల రీల్ ఉంటుంది. దీని రీల్ అయితే 5 వేల సంవత్సరాలది. వారు కలియుగం ఆయువు 4,32,000 సంవత్సరాలు అని అంటారు. ఎన్ని వ్యర్థ ప్రలాపాలు.

మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. అయినా కూడా ఘోర అంధకారంలో పడి ఉన్నారు.

తండ్రి అంటారు, ఇప్పుడు మేల్కోండి. భక్తులైన మీరు భగవంతుడిని గుర్తు చేస్తూ వచ్చారు. ఇప్పుడు తండ్రి అంటారు, భక్తి మార్గం సమాప్తమవుతుంది. నేను జ్ఞానంతో ప్రకాశాన్నిచ్చేందుకు వచ్చాను. ఈ సమయంలో మనుష్యులలో ఎంత క్రోధం ఉందో చూడండి. కొట్లాటలే నేర్చుకుంటూ ఉంటారు. ఎప్పుడైతే రావణ రాజ్యం మొదలవుతుందో, అప్పుడు ఇవన్నీ మొదలవుతాయి. సత్యయుగంలోనైతే ఉన్నదే రామ రాజ్యము. ఇప్పుడు తండ్రి అంటారు, నేను పిల్లలైన మిమ్మల్ని రాజులకే రాజులుగా చేస్తాను. తర్వాత మీరు ఎప్పుడైతే పడిపోతారో, అప్పుడు పావన రాజులు మళ్ళీ పతితంగా అయిపోతారు. ఇప్పుడైతే వారు కూడా లేరు. తండ్రి అంటారు, పిల్లలూ, మీరు ఎల్లప్పుడూ శివబాబా వీరి ద్వారా వినిపిస్తున్నారు అని భావించండి. ఎవరైతే విని ఇలా మహారాజ- మహారాణిగా అయ్యారో, వారే ఇప్పుడు పతితంగా అయిపోయారు. ఇది ఆసురీ సృష్టి. అది ఈశ్వరీయ సృష్టి. రామ మరియు రావణ అనే పేర్లు ప్రసిద్ధమైనవి. రావణుడు అనే పదం యొక్క అర్థాన్ని ఎవరూ అర్థం చేసుకోరు. నరుడు మరియు నారి, ఇరువురిలో 5 వికారాలు ఉన్నాయి, అందుకే 10 తలలు చూపిస్తారు, అందుకే దీనిని రావణ రాజ్యము అని అంటారు. దీపావళి నాడు పూజ చేస్తారు. మహాలక్ష్మికి 4 భుజాలు చూపిస్తారు. రెండు లక్ష్మివి, రెండు నారయణుడివి. ఇకపోతే, విష్ణువు అంటే ఇంకెవరో కాదు. ఇప్పుడు మీరు రాజులకే రాజులుగా అవుతారు, డబల్ కిరీటధారులుగా అవుతారు. ఈ సమయంలో మీరు స్వదర్శన చక్రధారులుగా అవుతారు. మేము 84 జన్మలు తీసుకుంటాము అని మీకు తెలుసు. అనంతమైన తండ్రి నుండి అనంతమైన సుఖం, హద్దు తండ్రి నుండి హద్దు సుఖం లభిస్తుంది. సత్యయుగం బ్రహ్మా పగలు, కలియుగం బ్రహ్మా రాత్రి. ప్రజాపిత కూడా తప్పకుండా ఇక్కడ ఉంటారు. అందరూ శివబాబా సంతానమే. తర్వాత బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను, బ్రాహ్మణీలను రచిస్తారు. లేదంటే ఇంతమంది పిల్లలు ఎలా దత్తత తీసుకోబడతారు. శివబాబా బ్రహ్మా ద్వారా దత్తత తీసుకుంటారు. తండ్రి అంటారు, నా వారైతే మీరే. ఇప్పుడు మీకు కొత్త జన్మ లభిస్తుంది. తాతగారి ఆస్తి మీకు లభిస్తుంది, విశ్వ రాజ్యాధికారం బ్రహ్మా ద్వారా లభిస్తుంది. బ్రహ్మను సూక్ష్మవతనంలో చూపించారు. కానీ అక్కడ ఎలా కలుసుకుంటారు. బాబాకు మురళీ నడిపించడానికి తప్పకుండా రథం కావాలి. గీత భారత్ యొక్క నంబరువన్ శాస్త్రము, మిగిలిన శాస్త్రాలన్నీ పిల్లలు. మొదట దేవతల వంశావళి, తర్వాత క్షత్రియులది... ఎవరెవరైతే ధర్మ స్థాపన చేస్తారో, వారు మొదట సతోలోకి, ఆ తర్వాత రజో, తమోలలోకి వస్తారు. ఎలాగైతే క్రైస్టు వచ్చారు, వారు మొదట పవిత్రంగా ఉండేవారు. ఎప్పటి వరకైతే ఏ వికర్మ జరగదో, అప్పటి వరకు దండన లభించజాలదు. సత్యయుగంలో పవిత్ర ఆత్మ వస్తుంది. అక్కడ మాయ ఉండదు కనుక దుఃఖం కూడా ఉండదు. ఎప్పుడైతే వామ మార్గంలోకి వెళ్తామో, అప్పుడు మన వికర్మలు మొదలవుతాయి. ఇవి అర్థం చేసుకోవాల్సిన విషయాలు. వికర్మాజీత్ శకం కూడా ఉంది, ఆ తర్వాత వికర్మ శకం ఉంటుంది. కథలైతే చాలా ఉన్నాయి. మోహజీత్ రాజు కథ ఉంది, మోహజీతులు లక్ష్మి-నారాయణులు. అది రామ రాజ్యము. ఇప్పుడిది రావణ రాజ్యము. రావణుడిని కాలుస్తారు. అర్ధకల్పం రామ రాజ్యం, మళ్ళీ అర్ధకల్పం తర్వాత రావణ రాజ్యం ఉంటుంది. ఈ స్వదర్శన చక్రం గురించి మీకు తెలుసు. మీరంతా గాడ్ ఫాదర్లీ పిల్లలు. డైరెక్టుగా తండ్రి బ్రహ్మ ద్వారా దత్తత తీసుకున్నారు, అందుకే మిమ్మల్ని చాలా కాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలు అని అంటారు. అచ్ఛా.

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఆత్మ రూపీ దీపాన్ని సదా జాగృతంగా ఉంచేందుకు స్మృతి యొక్క నేతిని వేస్తూ ఉండాలి. స్మృతితో ఆత్మను సతోప్రధానంగా చేసుకోవాలి.

2. సదా జ్ఞాన ప్రకాశంలో ఉండాలి. అనంతమైన నాటకము (డ్రామా) ను బుద్ధిలో ఉంచుకొని స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి.

వరదానము:- వ్యర్థ సంకల్పాల వేగవంతమైన ప్రవాహాన్ని క్షణంలో ఆపి వేసి నిర్వికల్ప స్థితిని తయారుచేసుకునే శ్రేష్ఠ భాగ్యవాన్ భవ

ఒకవేళ ఏదైనా తప్పు జరిగితే, ఆ తప్పు జరిగిన తర్వాత ఎందుకు, ఏమిటి, ఎలా, ఇలా కాదు అలా... ఈ ఆలోచించడంలో సమయాన్ని వృథా చేయకండి. ఎంత సమయమైతే ఆలోచనా స్వరూపులుగా ఉంటారో,

అంతగా మచ్చపై మచ్చ వేస్తూ ఉంటారు. పరీక్ష సమయం తక్కువగానే ఉంటుంది, కానీ వ్యర్థం ఆలోచించే సంస్కారం పరీక్ష సమయాన్ని పెంచేస్తుంది, అందుకే వ్యర్థ సంకల్పాల వేగవంతమైన ప్రవాహాన్ని పరివర్తనా శక్తి ద్వారా క్షణంలో ఆపి వేసినట్లయితే, నిర్వికల్ప స్థితి తయారవుతుంది. ఎప్పుడైతే ఈ సంస్కారం ఇమర్జ్ అవుతుందో, అప్పుడు భాగ్యవాన్ ఆత్మ అని అంటారు.

స్లోగన్:- సంతోషం యొక్క ఖజానాతో సంపన్నంగా అయినట్లయితే ఇతర ఖజానాలన్నీ స్వతహాగా వచ్చేస్తాయి.